# మనసా...! ప్రేమించవే

—ఎస్కే లతీఫ్ బాబు

ఎందుకో నాకీరోజు నిద్ర రావడం లేదు. మనసంతా చికాకుగా ఉంది.

ఏదో తెలిసీ తెలియని బాధ.

గత రెండు సంవత్సరాలనుండి ఇలాగే జరుగుతోంది. బెడ్ మీద అసహనంగా అటూ ఇటూ దొర్లుతున్నాను.

లేచి, ఫ్రిజ్ లోనుండి వాటర్ బాటిల్ తీసి ఖాళీ చేశాను.

ఎంత ప్రశాంతంగా ఉండాలని ప్రయత్నిస్తున్నా ఉండలేకపోతున్నాను.

అసహనం అంతకంతకీ పెరిగిపోతోంది.

కొంచెంసేపు పచార్లు చేశాను. మళ్లీ వెళ్లి బెడ్ పై వాలాను. తల పగిలిపోతున్నట్లుగా ఉంది. ఏదైనా చేయాలి.

ఇక లాభం లేదు. అదే చేయాలి. ఎపుడు నిద్ర రాకపోయినా తను అదే పని చేస్తాడు.

ఇప్పుడు కూడా అదే చేయాలి. అవును అదే చేయాలి.

ఆ ఆలోచన వచ్చిందే తడవుగా గోడకు కొట్టిన బంతిలా ఒక్క ఉదుటున బెడ్ పై నుండి లేచి, పరిగెత్తుకుంటూ వెళ్లి సూట్ కేస్ తెరిచి నాకిష్టమైన పాకెట్ అందుకొని అదే ఊపుతో బెడ్ పై కూర్చొన్నాడు. కవర్ ఓపెన్ చేశాను.

ఉత్తరాలు, గ్రీటింగ్ కార్డ్సు కలిపి చాలానే ఉన్నాయి. వాటిని చూడగానే మనసు కొంచెం చల్లబడినట్లుంది. ఇందాకటి అసహనం స్థానంలో ఇపుడు ఆత్రం నిలబడి గుడ్లు మిటకరిస్తుంది. ఆ ఉత్తరాలు నాకు వచ్చినవే. అంతేకాదు నాకు నచ్చినవి కూడా. రాసింది ఎవరో కాదు.

ఎవరి పేరు చెబితే నా గుండెకి గాలం పడుతుందో.

ఎవరి శ్వాస తగిలితే నా శ్వాసకి సంకెళ్లు పడతాయో,

ఎవరి మాట వింటే నా మనసు మూగపోతుందో,

ఎవరి చూపు కలిస్తే నేను సర్వం మరిచిపోతానో,

ఎవరి నీడలో నేను సేదతీరతానో, ఆమె.

ఆమె ఎవరో కాదు, నా కలల రాణి, అందాల రాశి, నా ప్రేయసి "కిరణ్మయి".

అవును ఆమె నా ప్రేయసే. అప్పట్లో నేను అంగీకరించకపోయినా, నిజమేమిటో ఇపుడు నాకు అర్థమయింది. మనస్ఫూర్తిగా ఆమెను నా ప్రేయసిగా అంగీకరిస్తున్నాను.

వృత్తిరీత్యా ఆమె టీచర్. మేము విడిపోయి ఏడు సంవత్సరాలు అయింది. మనం స్నేహితులలాగా మిగిలిపోదాం అన్నాను. కాదు కూడదు నేను నిన్ను పెళ్లాడి తీరతాను అన్నది. నువ్వంటే నాకు పిచ్చిప్రేమ. మనసా, వాచా నిన్నే కోరుకున్నాను. నా ప్రేమే నిజమైతే మన పెళ్లి కూడా జరిగి తీరుతుంది అని వెళ్లిపోయింది. అలా వెళ్లినప్పటినుండి వారానికి కనీసం మూడు, నాలుగు ఉత్తరాలు రాస్తుంది. గత రెండు సంవత్సరాలనుండి, కిరణ్ వద్ద నుండి నాకు ఒక్క ఉత్తరం కూడా రాలేదు. కారణం తెలీదు.

ఒక మనిషి విలువ దూరంగా ఉన్నప్పుడే తెలుస్తుంది. నా విషయంలో కూడా అదే నిజమనిపించింది. కిరణ్ మీద ప్రేమ, అభిమానం పుట్టుకురాగా, ఆప్యాయంగా నా రెండు చేతులు ఉత్తరాల్ని తాకాయి.

ప్రియమైన రాజాచంద్రకి,

నీ భార్య (కాబోయే) కిరణ్మయి వ్రాయునది అంటూ అలా మొదలయ్యే ఆమె ఉత్తరాలు .... అలా.. ఆ అక్షరాల వెంబడి నా కళ్ళు పరిగెడుతూనే ఉన్నా, నా మనసు మాత్రం ఆమె ఆలోచన్లతో నిండిపోయింది.

నిండిపోయి, పొంగిపోయి, గతంలోకి వెళ్లటానికి సిద్దంగా ఉంది.

* * *

అవి నేను ఇంటర్ మీడియట్ చదివేరోజులు.

ఆమె నా ఇంటి పక్కనే ఉన్న వాళ్ల అమ్మమ్మ ఇంట్లో ఉండి చదువుకుంటుంది.

ఇద్దరం ఒకే క్లాసు కావడం మూలానా, ఇళ్లు పక్కపక్కనే ఉండటంవల్ల స్నేహం పెరిగింది. అలా మా స్నేహం దినదినాభివృద్ధి చెందింది. మంచి మాటకారి, పెద్దల ఎడల గౌరవం కల్గిన అమ్మాయి కాన మా ఇంట్లో కూడా ఆమెను అభిమానించారు.

ఏ సందర్భాన్నైనా తనకు అనుకూలంగా మార్చుకోగలదు. మొదట్లో ఓసారి ఏమైందంటే,



కిరణ్ మా ఇంటికి వచ్చి, చందూ కావాలని మానాన్నగారిని అడిగింది. మా నాన్నగారు కొంచెం కోపంగా, ఎవరమ్మా నువ్వు? ఎంతో ప్రేమగా చందూ... అని పిలుస్తున్నావు అన్నారు.

లోపలనుండి ఇదంతా వింటున్న నేను, తనేం సమాధానం చెప్పి గండం గట్టెక్కుతుందోనని ఊపిరి బిగపట్టి వింటున్నా.

"నాపేరు కిరణ్ అంకుల్. అలా పిలవమని మీ అబ్బాయి రాజాచంద్ర చెప్పాడంకుల్" అంది.

"అలాగా...! అయితే లోపలికి వెళ్లు" అంటూ "ఒరేయ్ రాజా నీకోసం కిరణ్ వచ్చిందిరా" అని కేకవేశారు.

మా స్నేహానికి 2 సంవత్సరాల వయసు వచ్చింది. ఇంటర్ పరీక్షలు అయిపోయాయి.

ఓరోజు మా అమ్మానాన్నలు బాబాయి వాళ్ల ఇంటికి వెళ్లారు. ఇంట్లో నేను, కిరణ్ మాత్రమే ఉన్నాం. నాకు కొంత బెరుగ్గానే ఉంది. కిరణ్ నా 'పక్కనే కూర్చొని టివి చూస్తూ ఉంది. ఒకరి భుజాలు ఇంకొకరికి తగులుతున్నాయి.

నాలో ఏదో అలజడి. బిగుసుకుపోయి, కళ్లార్పకుండా టి.వినే చూస్తున్నా.

ఆమె చొరవగా నా చేయి తన చేతిలోకి తీసుకొని ముద్దుపెట్టుకుంది.

హృదయాన్ని మానిటర్ చేసే ఏదైనా పరికరం ఆ రూమ్‌లో ఉండి వుంటే, అందులో నా గుండె నిమిషానికి 120 సార్లు కొట్టుకున్నట్లు కన్పించేది. అదృష్టవశాత్తూ అలాంటిదేమీ లేదు.

అయినా పైకి నిబ్బరంగా కనిపిస్తూ ఏమిటన్నట్టు చూశాను.

"నువ్వంటే నాకు చాలా ఇష్టం" అన్నది.

నా గుండె ఇంకా వేగం పెంచింది.

"పెళ్లి విషయంలో నీ అభిప్రాయం ఏమిటి" అంది.

"ఎవరి పెళ్లి విషయం?" అర్థం కాక అడిగాను.

"ఎవరిదో అయితే నిన్నెందుకు అడుగుతాను. మన పెళ్లి విషయమే." చావు కబురు చల్లగా చెప్పింది.

అదిరిపోయాను. నా గుండె ఇంకా వేగంపెంచి ఆ వత్తిడిని ఆమె చేతిలో ఉన్న నా చేతికి పంపించిందేమో, ఆమె నా చేతిని వదిలేసింది.

నా మౌనముద్రని చూసి, "అలా సడన్‌గా అడిగేసరికి అప్‌సెట్ అయ్యావా" అంది. కాదు ఆలోచిస్తున్నాను. అసలు నీ ఉద్దేశ్యం ఏమిటి? అడిగాను.

"నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నువ్వు లేకుండా నేను బ్రతకలేను. పెళ్లంటూ చేసుకుంటే నిన్నే చేసుకోవాలనుకుంటున్నాను." గబగబ అంది.

నాకెలా రియాక్టవ్వాలో అర్థం కాలేదు. మాటలు కూడగట్టుకొని, "చూడు కిరణ్, నా అభిప్రాయం వేరు. అంటే, నేను ప్రేమని వ్యతిరేకించడంలేదు. అయితే, నాకు ఇంతకన్నా ముఖ్యమైన విషయం నా భవిష్యత్తు. నేను బాగా చదివి ఓ గొప్ప డాక్టర్‌ని కావాలనుకుంటున్నాను. ఈ ప్రేమలు, దోమలు నా ప్రగతిని ఆటంకపరుస్తాయి తప్ప, సహాయపడలేవు" అన్నాను.

"చందూ, ఆడది జీవితంలో ఒక్కసారే మనస్సు ఇవ్వగలదు. పెళ్లంటూ జరిగితే అది నీతోనే" అంటూ కళ్లల్లో నీళ్లు కదులుతుండగా ఆమె కదలి వెళ్లిపోయింది.

చాలారోజుల వరకు కిరణ్ మా ఇంటికి రాలేదు.

అమ్మా... నాన్న అడిగారు. ఏమో తెలియదన్నాను.

ఈలోగా రిజల్ట్స్ వచ్చాయి. ఇద్దరికీ ఫస్టు క్లాసులు వచ్చాయి.

ఇంటికివచ్చి కంగ్రాట్స్‌చెప్పి షేక్‌హాండ్ ఇచ్చింది.

ఎంట్రన్స్ ప్రిపరేషన్ ఎలా ఉందని అడిగింది.

తన విషయం అడిగితే ఇంట్రస్ట్ లేదంది.

ఎంట్రన్స్ జరిగిపోవడం, నాకు యం.బి.బి.ఎస్ సీటు రావడం అంతా ఒక కలలా జరిగిపోయింది. నాకన్నా, నా తల్లిదండ్రులకన్నా ఎక్కువగా సంతోషించింది కిరణ్. మొదటిసారిగా, నా మనసు ఆమెవైపు మొగ్గింది.

ఇద్దరం కలిసి హోటల్లో భోంచేసి, మ్యాట్నీ సినిమాకెళ్లాము. ఆ రాత్రి చాలాసేపు మా ఇంట్లోనే గడిపింది.

మాటల సందర్భంలో, ఫ్రెంచి వాళ్ల గురించి నీకేం తెలుసు అడిగింది.

నాకు తెలిసిందంతా చెప్పాను. నీకేం తెలుసునని అడిగాను.

"నాకు ... ఊ... ఫ్రెంచ్ కిస్ ఒక్కటే తెలుసు."

"అంటే?"అర్థంకాక అడిగాను.

జవాబుగా నా దగ్గరగా వచ్చి చెప్పనా అంటూ నా భుజాలచుట్టూ చేతులు వేసి, నా పెదవులపై ఆమె లేలేత పెదవులను ఉంచి అదిమింది. నాలుగు పెదవులను ఒకటిగా చేసింది. లో వోల్టేజి షాక్ కొట్టినట్లు నా శరీరమంతా జిల్లుమంది. ఏదో తియ్యటి అనుభూతి కలిగింది.

ఒకరినోట్లో మరొకరం రసాన్వేషణ చేస్తున్నాం.

అసంకల్పిత ప్రతీకార చర్యలాగా నా చేతులు ఆమె మెడపై వేశాను. మెల్లిగా నా చేతులు ఆమె మెడపైనుండి వీపుమీదుగ నడుముపైకి తర్వాత కిందకు, ఇంకా కిందకు జారిపోతున్నాయి.

అంతే... ఆమె నన్ను బలంగా నెట్టివేసింది.

ఆశ్చర్యంగా, దిలిపిగా ఆమెవైపు చూశాను. సిగ్గుతో నావైపు చూడలేక, తలవంచుకొని పారిపోయింది.

అలా ఇంకో మూడు సంవత్సరాలు గడిచాయి. ఈలోగా ఆమె డిగ్రీ పూర్తికావటం, బి.ఇడి సీటు వేరేచోట రావడంతో వెళ్లిపోయింది. వెళ్లేరోజు సెండాఫ్ ఇవ్వటానికి రైల్వేస్టేషన్‌కి వెళ్లాను.

ఆమె కళ్లల్లో కన్నీరు. ప్లీజ్ ఏడవకు అనునయింపుగా అన్నాను. అంతే, వెనక్కి తిరిగి... లతలా నన్ను అల్లుకుపోయింది.

జేబులో దాచుకున్న ఆటోగ్రాఫ్ బుక్ తీసి ఇచ్చాను, ఆమె మూడ్ మార్చుదామని.

ఏమి రాసిందో తెలుసా!

''హృదయం అనే దీపంలో
ప్రేమ అనే నూనె నింపి
కిరణ్ అనే ప్రేమజ్యోతిని వెలిగించు''

తన ఆవేదన అర్థమై నా మనస్సు ఆర్ద్రమైంది.

"మనం మంచి స్నేహితుల్లాగా మిగిలిపోదాం" అంటూ తనని దగ్గరగా తీసుకొని బుగ్గమీద ముద్దుపెట్టాను.

"కాదు కూడదు. నేను నిన్ను పెళ్లాడి తీరతాను. ఆ నమ్మకం నాకుంది. నా ప్రేమ నిజమైతే మన పెళ్లి జరిగి తీరుతుంది"అన్నది.

నేను కూడా ఆమెను ప్రేమిస్తున్నాను. నా హృదయంలో ఆమెకి చోటు ఉంది. అది నాక్కూడా తెలుసు. కానీ ఎందుకో ఆ విషయాల్ని వ్యక్తపరచలేకపోతున్నా.



## జోస్యం

ఒకతను జోస్యం చెబుతున్నాడు.

''మీకు వివాహమయింది!''

''కరక్టే!''

''మీకిద్దరు పిల్లలు!''

''తప్పు నాకు ముగ్గురు పిల్లలు!

''హు! మీరలా అనుకుంటే ఇక నేనేం చెప్పగలను.''

—వల్లాల శ్రీనివాసరావు
(కొత్తగూడెం)

మా ఇద్దర్నీ విడదీయడానికి రెడీ అయిపోయి రైలు కూతపెట్టింది.

కన్నీళ్లతో తను వెళ్లిపోయింది.

మనసు భారమై నేను ఉండిపోయాను.

* * *

అలా వెళ్లిన కిరణ్, బి.ఇడి పూర్తిచేసి ఓ మారుమూల ప్రాంతంలో ఉద్యోగం చేస్తోంది. రెగ్యులర్‌గా ఉత్తరాలు రాసేది. కానీ 2 సంవత్సరాలనుండి ఆమె ఉత్తరాలు రాయడం లేదు. కారణం తెలీదు. ఒకవేళ తనకి పెళ్లిగాని అయిపోయిందా?

ఆ ఊహకే నా కాళ్లు, చేతులు చల్లబడిపోయాయి. ఆ రాత్రంతా నిద్రపోలేదు.

తెల్లవారగానే, తయారయి, హాస్పిటల్‌కి రెండు రోజులు లీవ్‌పెట్టి, కిరణ్ అడ్రస్‌కి బయలుదేరాను. 6 గంటల ప్రయాణించిన తర్వాత ఆమె ఉన్న ఊరికి చేరాను. ఆమె ఇక్కడ ఉందో లేదో అన్న అనుమానం వచ్చింది.

లోలోపల సన్నగా వణకడం నాకు తెలుస్తూనే ఉంది. నా గుండె చప్పుడు నాకే వినిపిస్తోంది.


కిరణ్ ఎలా ఉందో, నన్ను చూడగానే ఎలా స్పందిస్తుందో?




## సంచలనం

చిరంజీవి మణిరత్నంల కాంబినేషన్‌లో చిత్రం వస్తుందనేసరికి మార్కెట్‌లో కలకలం బయలుదేరింది. ఈ చిత్రం అరుకోట్లకు ఓపెనింగ్ ఆఫరు. పోతే చిరంజీవి సరసన హీరోయిన్‌గా నటించేందుకు శ్రీదేవి, విజయశాంతిలు పోటీ పడుతున్నట్లు వార్త. మణిరత్నంగారి మనసేమో 'మాధురీ దీక్షిత్' మీద వుందట. ఏది ఏమయినా ఈ చిత్రం ప్రారంభం సంచలనంగా మారింది.

—సాయిరాం





## హద్దులు

"ప్రేమకు హద్దులు లేవంటారు. నిజమేనా శ్రీనూ?"

"ఎందుకు లేవు. కట్నాలు వున్నాయిగా రాధా."

—పద్మశ్రీ (మాణిక్యారం).

* * *

## పేపరు

"ఏమిటి సార్ డబ్బులు విసురుతున్నారు?" అడిగాడు పేపర్ బోయ్ అమాయకంగా.

"ఏం, రోజూ నువ్వు పేపరు వేలికిస్తున్నావా?" రుసరుసలాడాడు దేవానంద్.

—తిప్పన వెంకటేశ్వరరావు

(ధర్మవరం)

ఎదురుగా రాగానే ఊపిరి ఆడనీయకుండా గట్టిగా కౌగిలించుకోవాలి. ఇంకా ఏం చేయాలి ఆలోచిస్తున్నాను.

ఇల్లు పెద్ద కష్టపడకుండానే దొరికింది.

ఓ చిన్న ఇల్లు, దాని పక్కనే పెద్ద బిల్డింగు.

గేటు తీసుకొని లోపల అడుగుపెట్టాను. తలుపు తెరిచే ఉంది. లోపల కిరణ్ , ఆమె పక్కన ఇద్దరు చిన్నపిల్లలు. వాళ్లతో ఆడుకుంటోంది కిరణ్. ఓ గాడ్! నా గుండె జారిపోయింది. అనుకున్నదంతా అయింది. ఆమెకు పెళ్లయి, ఇద్దరు పిల్లలుకూడా పుట్టారు.

తూలిపడబోయి, తలుపుని గట్టిగా పట్టుకున్నాను.

ఆ చప్పుడుకి వెనక్కి తిరిగిన కిరణ్ నన్నుచూసి, ఓ క్షణం అలా నిలబడిపోయింది.

తేరుకొని,"చందూ...! ఎంతసేపయింది వచ్చి" ఆశ్చర్యంగా అంది.

జస్ట్ ఇపుడే, నీరసంగా... అన్నాను.

అలా విక్కిపోయావేంటి చందూ? అంటూ అబ్బ పిల్లలు ఒకటే గొడవ చేస్తున్నారు. పిల్లలూ ప్లీజ్ కొంచెంసేపు గొడవ చేయకండి. అంకుల్ వచ్చారు అంది.

అనుమానం లేదు. వాళ్లు కిరణ్ పిల్లలే. తనే ఆమెని నిర్లక్ష్యం చేసాడు.

నాకా శాస్తి జరగాల్సిందే అనుకున్నాను.

బాధ గుండెలో గూడు కట్టుకుపోయింది. పదునైన కత్తితో గుండెను కోస్తున్న ఫీలింగు కలిగింది.

నా చేయి అందుకొని, పద చందూ అలా వెళ్లి మాట్లాడుకుందాం అని ముందుకు దారి తీసింది.

మాటల్లో, చేతల్లో ఇదివరకటి కిరణ్ కి, ఇప్పటి కిరణ్ కి తేడా లేదు.

మంత్రం వేసినట్టు, ఆమె వెనకే వెళ్లాను—

పక్కనే ఉన్న చిన్న ఇంట్లోకి తీసుకెళ్లింది.

చందూ! ఇదే మన ఇల్లు. సారీ... నా ఇల్లు అంది.

మరి ఆ ఇల్లు అంటూ గొడిగాను.

అది రెడ్డిగారిల్లు.

మరి ఆ పిల్లలు? ఏదో అర్థమైనట్టుగా అడిగాను.

వాళ్ల పిల్లలే. రెడ్డిగారు, ఆయన భార్య బజారుకి వెళ్లారు. పిల్లల్ని కొంచెం మాస్తుండమని చెప్పారు. నాకూ బోర్ కొడుతూ ఉంటే వెళ్లి పిల్లలతో ఆడుకుంటున్నాను.

మబ్బులు విడిపోయాయి.

అంతే, సంతోషంగా "యాహూ" అంటూ షమ్మీకపూర్ స్టైలులో అరిచేసి సుడిగాలిలా కిరణ్ ని చుట్టేశాను.

ఓ కిరణ్ — నా కిరణ్ , ఐ లవ్ యూ కిరణ్ , ఐ లవ్యూ అంటూ గోల చేశాను. నిన్ను చాలా బాధపెట్టాను. నన్ను క్షమించు కిరణ్ అంటూ బావురుమన్నాను.

చందూ...! నా చందూ అంటూ నా మొఖం మొత్తం ముద్దులతో నింపేసింది. నా తలని తన హృదయానికి హత్తుకుంది.

నా ఆనంద భాష్పాలు ఆమె హృదయాన్ని తడిపివేయగా ఇంకా గట్టిగా వాటేసుకున్నాను.

నా తల నిమురుతోంది కిరణ్. ఆహా...! ఎంత హాయిగా ఉన్నది.

కాలం అలా స్తంభిస్తే ఎంత బాగుండును అనిపించింది.

గాలి కూడా మా మధ్యలో జొరబడలేక వెళ్లిపోయింది.


గాలి మాటేమో కానీ ఆ ఇద్దరు పిల్లలు మాత్రం మా మధ్యకు జొరబడి ఆంటీ, ఆంటీ అంటూ పిలుస్తున్నారు.

కంగారుగా ఇద్దరం దూరంగా జరిగి, ఏంటి పిల్లలూ అంటూ కోరస్‌గా అడిగాం. మమ్మీ, డాడీ వచ్చేశారు. నిన్ను రమ్మంటున్నారు ఇద్దరూ ఒకేసారి అన్నారు.

సరే పదండి అంటూ కిరణ్, పిల్ల చేతులు పట్టుకొని నడుస్తోంది.

నా ప్రేమ నిజమైతే మన పెళ్లి జరిగి తీరుతుంది అన్న ఆమె మాటలు గుర్తు రాగా, నేను కూడా చిన్నపిల్లాడిలాగా కిరణ్ కొంగు పట్టుకొని ఆమె వెనకాలే నడుస్తున్నాను మహానందంగా.

*





## మరో రికార్డు

'లేడీ అమితాబ్'గా పేరు తెచ్చుకున్న విజయశాంతి ఈ మధ్యనే రేటు విషయంలో కూడా సంచలనాత్మమైన నిర్ణయం తీసుకుని టాక్ ఆఫ్ ద ట్రేడ్ అయింది. తన పారితోషికం ముప్పయి లక్షల కేష్‌తోబాటు తమిళ, హిందీ భాషల్లో రైట్స్ రాసివ్వాలన్నదే ఈ సరికొత్త నిర్ణయం. విజయశాంతి రెమ్యూనరేషన్ విలువ ఒక కోటి ముప్పయి లక్షలు అవుతుంది. భారతదేశంలో ఇంత భారీ పారితోషికం తీసుకుంటున్నది బహుశా విజయశాంతి మాత్రమేనేమో!

—సాయిరాం

